
జైస్వాల్‌గార్డెన్‌కాలనీలోని మైసమ్మ దేవాలయంలో వైష్ణవిదేవిగా అమ్మవారు


జెమినీకాలనీలో దుర్గామాతకు పూజలు చేసిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత దీన్‌దయాల్ రెడ్డి


కమలానెహ్రూ నగర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ ముషీరాబాద్ డివిజన్ ప్రధానకార్యదర్శి


చిక్కడపల్లి యూనియన్‌బ్యాంక్ లేన్‌లోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక అలంకారంలో అమ్మవారు


ముషీరాబాద్‌లో గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

ఘనంగా దుర్గామాతకు పూజలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలను నిర్వహించారు. అమ్మవారు జైస్వాల్‌గార్డెన్‌కాలనీలో వైష్ణవిదేవిగా, ముషీరాబాద్, అంబర్‌పేట మహాకాళి ఆలయాల్లో, బతుకమ్మకుంటలోని మైసమ్మ ఆలయంలో గాయత్రీ దేవిగా, వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలోని మంగళగౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, రాంనగర్ ప్రాంతాల్లోని ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

- చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, రాంనగర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి)


జైస్వాల్‌గార్డెన్ కాలనీలో హోమం చేస్తున్న పూజారులు, భక్తులు


శాంతినగర్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ


గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్‌లో దుర్గామాత పూజల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్


ముషీరాబాద్ మహాకాళి దేవాలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ముషీరాబాద్ మాజీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి హరిబాబు

చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలోని మండపంలో మంగళగౌరి దేవి రూపంలో అమ్మవారు




ముషీరాబాద్‌లో దుర్గామాతకు పూజలు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు


ఎంపీ అనిల్ కుమర్ యాదవ్‌ను ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు


పార్సిగుట్టలో జైదుర్గా భవాని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం


బతుకమ్మకుంటలోని మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న డా.కృష్ణవేణి, శివకుమార్, కృష్ణ, దేవేందర్, సుప్రియ


అంబర్‌పేట మహాకాళి ఆలయంలో గాయత్రీదేవి పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కార్పొరేటర్లు పద్మావెంకటరెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతిడీపీరెడ్డి

అంబర్‌పేటకు తలమానికం బతుకమ్మకుంట

26న ప్రజలకు అంకితం చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి : మాజీ ఎంపీ హెచ్

బర్కత్‌పుర/అంబర్‌పేట, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట నియోజకవర్గానికి బతుకమ్మకుంట తలమానికంగా నిలుస్తుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. బతుకమ్మకుంట 35 ఏళ్ల కబ్జా నుంచి విముక్తి చేసి 5 నెలల్లోనే అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బతుకమ్మకుంట పునర్ నిర్మాణంలో హైడ్రా కమిషనర్ రంగానాథ్ చూపిన చొరవ మరువలేనిదన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్‌లో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో వీహెచ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేయడంతోపాటు మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడి పలువురిని ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న సాయంత్రం 6 గంటలకు బతుకమ్మకుంటను సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు అంకితం చేస్తారని, బతుకమ్మవేడుకల్లో పాల్గొంటారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి సీఎం రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం పలకాలన్నారు. బతుకమ్మ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు మంత్రులు పలు పార్టీలకు చెందిన నేతలను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పుల్ల నారాయణస్వామి, కాంగ్రెస్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, ఎస్.హరినాథ్‌రెడ్డి, దేవిరెడ్డి విజితారెడ్డి, కే.పీ. మురళీకృష్ణ, ఎడ్ల అభిజిత్‌యాదవ్, తోట జగన్నాథం, దిడ్డి పద్మారాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● అంబర్‌పేట డివిజన్‌లో వీహెచ్ ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి కరపత్రం సమర్పించి బతుకమ్మ జాతరకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, నాయకులు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట: జైశ్రీమన్నారాయణ చాత్తాద శ్రీవైష్ణవ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో మంగళవారం నల్లకుంట డివిజన్ న్యూనల్లకుంటలోని నర్మదా భవన్‌లో బతుకమ్మ సంబరాలు జరిగాయి. చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మల నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత హాజరయ్యారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకమండలి మహిళలు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయోగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాంనగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో కబ్జాకు గురైన బతుకమ్మకుంట కోసం పోరాటం చేసిన మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అభివృద్ధి చేయించిన సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల కిరణ్ కుమార్ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయినాథ్, మల్లేష్, బంటీ, సందీప్, సాయినవీన్, రాజు, పి.నిఖిల్ పాల్గొన్నారు.


చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ అమృత


కాచిగూడలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు


అంబర్‌పేట డివిజన్‌లో బతుకమ్మలతో మహిళలు, మాజీ ఎంపీ వీహెచ్


సీఎం రేవంత్‌రెడ్డి, వీహెచ్, రంగానాథ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీసీజీహెచ్‌వైఎస్‌డబ్ల్యూ ప్రెసిడెంట్‌గా రమేష్‌కుమార్

ముషీరాబాద్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం వర్కింగ్(బీసీజీహెచ్‌వైఎస్‌డబ్ల్యూ) ప్రెసిడెంట్‌గా రమేష్‌కుమార్‌యాదవ్ నియమితులయ్యారు. ఆయనకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సతీష్, నాయకులు పాల్గొన్నారు.


రమేష్‌కుమార్‌యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

వృద్ధురాలు ఇల్లు కబ్జాపై సీఎం స్పందించాలి

బర్కత్‌పుర, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలు అమృతమ్మ ఇల్లు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవి కుమార్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి వృద్ధురాలుకు న్యాయం చేయాలని ఆయన మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కిలాసాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 169లో గల 200 గజాల ఇంటి స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేయడినికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.

ఆలయం ఎదుట మురుగునీరు.. భక్తులకు ఇబ్బందులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయం ఎదుట డ్రైనేజీ నిండి, మురుగునీరు రోడ్డుపై చేరడంతో ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజులుగా వర్షపు, వరదనీరు, డ్రైనేజీలో నుంచి పైకి పొంగి, అక్కడే నిలిచిపోతోందన్నారు. దీంతో ఆలయం ఎదుట దుర్గంధం వస్తోందన్నారు. దుర్వాసన భరించలేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

మహిళలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ముషీరాబాద్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మహిళలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రా(యూపీహెచ్‌సీ)ల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అంబర్‌పేట క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ తెలిపారు. మంగళవారం ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో స్వస్త్‌నారీ శ్వశక్తి పరివార్ అభియాన్, ఆరోగ్య మహిళ, శక్తి వంతమైన కుటుంబం పేరిట ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి, డాక్టర్లు మల్లికార్జున్, సౌమ్యారెడ్డి, తులసీ, లక్ష్మీదేవి, రాచకుందన, డాక్టర్స్ హప్సా పూజిత, షేక్‌దిల్రూబా, హర్షియా, పీహెచ్‌ఎన్ పెల్లీస్, ఏఎన్‌ఎంలు సునీత, విజయ, పద్మలత పాల్గొన్నారు.


మహిళలకు వైద్యపరీక్షలు చేస్తున్న అంబర్‌పేట క్లస్టర్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ, డాక్టర్ మనోజ్ రెడ్డి

రైతులను పాచికలుగా వాడుకోవద్దు : ఆర్‌పీఐ

రాంనగర్, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతులను రాజకీయ పాచికలుగా వాడుకోకుండా తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో రైతుల డిమాండ్ మేరకు యూరియాను సరఫరా చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) దక్షిణ భారత కమిటీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ దివ్య చందన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. యూరియా సరఫరా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మానుకుని సమన్వయంతో వ్యవహరించాలని ఆమె సూచించారు. దేశానికి ఆహారభద్రత అందించే ప్రధాన స్తంభం రైతులని, వారి సమస్యలను రాజకీయ లాభాల కోసం వాడుకోకూడదని ఆమె సూచించారు.

'వెల్ఫేర్‌బోర్డు నుంచే పథకాలు అందించాలి'

చిక్కడపల్లి, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నుంచే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ కార్మిక కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీసీఎల్ శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రత్నాకర్, కోటంరాజు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.భాస్కర్, రామ్మోహన్, డీఎల్.మోహన్, జంగయ్య, వెంకన్న, రాము, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

'గ్రూప్-1 మెయిన్స్'ను మళ్లీ నిర్వహించాలి


సంతకాలు సేకరిస్తున్న బీఆర్‌ఎస్‌వీ నేతలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగుల నుంచి లక్ష సంతకాల సేకరణను మంగళవారం అశోక్‌నగర్‌లో బీఆర్‌ఎస్‌వీ చేపట్టింది. పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయని సాక్షాత్తు హైకోర్టు తీర్పునిచ్చినా కూడా అందుకు పాల్పడిన వారిని కాపాడేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్ ఆరోపించారు. తమ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ సుమోటో కేసుగా స్వీకరించి డివిజన్ బెంచిలో ఉన్న గ్రూప్ 1 మెయిన్స్ కేసును తిరస్కరించాలని కోరారు. స్కామ్‌కు పాల్పడిన వారిని శిక్షించేలా జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌నాయక్, నవీన్, అనిల్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

షాపు యజమానులకు అవగాహన


కవాడిగూడలో అవగాహన కల్పిస్తున్న వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు తదితరులు

కవాడిగూడ, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల ఆరో తేదీన షాపుయజమానులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు తెలిపారు. ఫుడ్‌లైసెన్స్‌లేని షాపుయజమానులకు అవగాహన కార్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు మంగళవారం కవాడిగూడలోని పలు ప్రాంతాలలో ఉన్న కిరాణాషాపులు, తినుబండారాలు విక్రయించే షాపు యజమానులకు కరపత్రాలు అందజేస్తూ అవగాహన కల్పించామన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు మహ్మద్ రఫీయుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.శివకుమార్, వల్లాల రవియాదవ్, ప్రధానకార్యదర్శి దుమ్మాటి కిరణ్‌కుమార్, రాష్ట్రకార్యదర్శులు యు.ప్రభాకర్, కె.రాజు, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి, నగర ఉపాధ్యక్షులు టి.రమేష్, బి.సంజయ్, రాము, సంతోష్, దేవేందర్, మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మయోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నల్లకుంట, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మయోజన పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత పార్టీశ్రేణులకు సూచించారు. ఈ పథకం కింద నల్లకుంట ఎస్‌బీఐ శాఖ నుంచి లక్ష రుణం మంజూరైన లబ్ధిదారుడు అభిలాష్‌కు మంగళవారం వారు రుణం సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్, బీజేవైఎం స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎస్.రాంజగదీష్ ముదిరాజ్, బీజేపీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్ జోషి, నాయకులు ఎం.మురళీయాదవ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

10.854 కేజీల డ్రై గంజాయి పట్టివేత


గంజాయి దొంగల వివరాలను వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ ఎస్ఎన్.జావేద్

బర్కత్‌పుర, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి నగరానికి తీసుకొచ్చిన గంజాయిని కాచిగూడ రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే డీఎస్పీ ఎస్ఎన్.జావేద్, ఆర్‌పీఎఫ్ సీఐ ద్వారకనాథ్ మాల్, సీఐ ఎల్లప్పతో కలిసి వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా రావిరాల కొంగర్‌కలాన్‌కు చెందిన మాడుగుల అర్జున్(18) ఆరు సర్వీసింగ్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన వడ్డి శ్రీనివాస్(20) పాల వ్యాపారం చేసేవాడు. గంజాయిని అక్రమంగా తీసుకొచ్చి దొంగతనంగా విక్రయిస్తున్నారు. ఒడిశాలోని బరంపూర్‌లో గంజాయిని కొనుగోలు చేసిన వీరిద్దరు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్‌కు తీసుకొచ్చారు. అక్కడి నుంచి కాచిగూడ రైల్వేస్టేషన్‌కు తీసుకురాగా పోలీసులు జనరల్ చెకింగ్ చేస్తుండగా ప్లాట్‌ఫారం 1 వద్ద వీరిద్దరు పట్టుబట్టారు. వారి వద్ద ఉన్న బ్యాగులలో 10 కేజీల 854 గ్రాముల డ్రై గంజాయి ఉంది. దీని విలువ రూ.5,42,700 ఉంది. ఈ గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి, మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

పూజాస్టోర్‌ను అడ్డుకుంటున్న వారిపై ఫిర్యాదు

చిక్కడపల్లి, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న తన పూజాస్టోర్‌ను మరో రెండు సంవత్సరాలు కొనసాగించుకోవడానికి దేవాదాయశాఖ కమిషనర్ ప్రత్యేక జీవో ద్వారా అనుమతిచ్చినా దేవాలయ నిర్వాహకులు షాప్‌షట్టర్ తెవరకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ షాప్‌నిర్వాహకులు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దోమలగూడ సీఐ అంజద్‌అలీకి సన్మానం

కవాడిగూడ: దోమలగూడ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎండీ అంజద్‌అలీని మంగళవారం శాలువా కప్పి పూలబొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నగరనాయకులు సీహెచ్.రాజశేఖర్ ముదిరాజ్, నాయకులు సీహెచ్ రామకృష్ణ ఘనంగా సన్మానించారు.

ఆ న్యాయవాదులను వెంటనే అరెస్టు చేయాలి

కవాడిగూడ, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డాక్టర్ బీఆర్ గవాయ్ పట్ల కులవివక్షత, అవమానకర వాఖ్యలు చేసిన సిద్దిపేటకు చెందిన న్యాయవాదులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ జాతీయ చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ, సిద్దిపేట పోలీసులను డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ ఇద్దరు అడ్వకేట్లపై ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని కోరారు.

నేల కూలిన భారీ వృక్షం

బర్కత్‌పుర: కాచిగూడ డివిజన్ బర్కత్‌పుర రెడ్డికళాశాల సమీపంలో మంగళవారం భారీవృక్షం కూలిపోయింది. ఆ చెట్టు కొమ్మలు రోడ్డుపై పడిపోవడంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడ్డారు. చెట్టుకూలిన సమయంలో అక్కడ ఎవరూ లేపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ సమాచారం అందుకున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి సంఘటనా స్థలానికి చేరుకొని డీఆర్‌ఎఫ్ సిబ్బందిని పిలిపించి రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపచేసి వాహనదారుల రాకపోకలు పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

నల్లకుంట, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ మేరకు హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, మరి కొంత మందిని విధుల నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తొలగించిన ఓ ఉద్యోగి మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగులను తాత్కాలిక ఉద్యోగ క్యాడర్‌ను సవరించి ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఆయన సీఎంను కోరారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు క్రమం తప్పకుండా వేతనం కల్పించే విధంగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని లేఖలో కోరామని తెలిపారు.